
కల్వకుర్తి మున్సిపాలిటీ 21వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ సైదులు, బీఆర్ఎస్ నాయకులు


కల్వకుర్తి మండలం మార్చాలలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్

# జైపాలన్నను మళ్లీ గెలిపించుకుందాం

- కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకు సంక్షేమం
- ఇంటింటి ప్రచారంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కల్వకుర్తి, నవంబర్ 15: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపించుకుని అభివృద్ధిలో పాల్పంచుకుందామని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు వెర్వేరుగా నిర్వహించిన ప్రచారంలో పిలుపునిచ్చారు. బుధవారం కల్వకుర్తి మండలం మార్చాలలో మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో, జంగారెడ్డిపల్లి సింగిల్ విండో డైరెక్టర్ బన్నె శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో, కల్వకుర్తి మున్సిపాలిటీ 13 వార్డులో పీఏసీఎస్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో 17వ వార్డులో మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం ఆధ్వర్యంలో, 21వ వార్డులో కౌన్సిలర్ సైదులు, బీఆర్ఎస్ నాయకుడు శేఖర్ ఆధ్వర్యంలో, పంజుగులలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ను ఎన్నుకుందామని కోరారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు.

**కడ్తాల్ మండలంలో..**

కడ్తాల్, నవంబర్ 15: బీఆర్ఎస్‌తోనే సుస్థిర ప్రభుత్వం సాధ్యమవుతుందని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్ రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని న్యామతాపూర్‌లో నిర్వహించిన ప్రచారంలో వారు పాల్గొన్నారు. సర్పంచ్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో, శ్రీకాంత్, శ్రీశైలం, పద్మ సురేశ్, పద్మ స్వామి, పద్మ శివ, సురేశ్, బాడ్క రవితోపాటు మరో 20 మంది బీజేపీకి చెందిన కార్యకర్తలు జెడ్పీటీసీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు, తండాలు వెనుకబడ్డాయని, కాంగ్రెస్ హయాంలో నాయకులు బాగుపడ్డారే తప్పా, ప్రజలకు చేసిందేమీలేదన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు రవీందర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గంప శ్రీను, పార్టీ గ్రామాధ్యక్షుడు యాదగిరి, చెన్నయ్య, కాశయ్య, శ్రీశైలం, మల్లేశ్, శివ, అభి, లింగం, అంజూ, సిద్ధూ, కృష్ణయ్య, శ్రీను పాల్గొన్నారు.


కడ్తాల్ : బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా వేసి ఆహ్వానిస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్ రవీందర్‌రెడ్డి


జంగారెడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సింగిల్ విండో డైరెక్టర్ బన్నె శ్రీనివాస్‌యాదవ్


13వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి


పంజుగులలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సొంతగూటికి బీఆర్ఎస్ నాయకులు


ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

కడ్తాల్, నవంబర్ 15: కడ్తాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో కర్రోళ్ల భిక్షపతి, మొగిళ్ల చెన్నయ్య, అనపోసల పాండు, ఎర్రోళ్ల యాదయ్య తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడం మనందరి అదృష్టమని, బీఆర్ఎస్‌తోనే అణగారిన, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు వీరయ్య, జిల్లా నాయకుడు గంప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి కోసం కూతుళ్ల ప్రచారం

- వెల్జాల్ సర్పంచ్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తనయ సంగీత


ఆమనగల్లు 5వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తనయలు సంగీత, జ్యోతి, వాణీ, జడ్పీటీసీ సభ్యురాలు అనురాధ

ఆమనగల్లు, నవంబర్ 15: కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ గెలుపు కోసం ఆయన కూతుళ్లు సంగీత , జ్యోతి, వాణి ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నారు. బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డులో బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు జంతుక కిరణ్ ఆధ్వర్యంలో, 15వ వార్డు ఎంగలి రఘు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కూతురు ప్రస్తుత వెల్జాల్ సర్పంచ్ సంగీత మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో జడ్పీటీసీ సభ్యురాలు నేనావత్ అనురాధ, ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, సీనియర్ నాయకులు కోట శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు కృష్ణవేణి, ఏఎంసీ డైరెక్టర్ రమేశ్ నాయక్, ఎంగలి రఘు, ఉప్పుల రాములు, జంతుక అల్లాజీ, వస్పుల సాయిలు, ఎనుమల్ల రమేశ్, తోట కృష్ణ, బీఆర్ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు కొమ్ము ప్రసాద్, డేరంగుల వెంకటేశ్, జంతుక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఖాయం


కారు గుర్తుకు ఓటు వేయాలని వెల్జాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తలకొండపల్లి నవంబర్15: కల్వకుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గెలుపు కోసం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ శేణులు గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని దేవునిపడకల్, వెల్జాల్, చుక్కాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జైపాల్‌యాదవ్‌కు ఓటు వేయాలని మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, సత్యం, స్వామిగౌడ్, సత్యం, కృష్ణ, సత్యనారాయణ, విజయ్, లింగం, సాయి, కృష్ణయ్య, జంగయ్య, వెంకటయ్య, బందులాల్, యాదయ్య, మహేశ్, రాములు, శ్రీరాములు, రామకృష్ణ, మల్లయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

# సీఎం బహిరంగసభ ఏర్పాట్ల పరిశీలన

కల్వకుర్తి, నవంబర్ 15: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఈనెల 19న కల్వకుర్తిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. పాలమూరు రోడ్డులో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పక్కన నిర్వహించనున్న సభ ఏర్పాట్లను బుధవారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, డీఎస్పీ పార్థసారధి, సీఐ ఆంజనేయులు తదితరులు పరిశీలించారు.


బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

- 3 నామినేషన్ల ఉపసంహరణ
- బరిలో 24 మంది అభ్యర్థులు

కల్వకుర్తి రూరల్, నవంబర్15: కల్వకుర్తిలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉప సంహరణ పర్వం బుధవారం ముగిసింది. కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికలకు 28 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా నామినేషన్ పరిశీలనలో ఒక్క నామినేషన్ తిరస్కృతి కాగా, 27 మంది బరిలో నిలిచారు. నామినేషన్ ఉప సంహరణ కార్యక్రమంలో ముగ్గురు అభ్యర్థులు ప్రజాశాంతి పార్టీ అభ్యర్థి కట్ట జంగయ్య, స్వతంత్ర అభ్యర్థులు జంగయ్య, ఆంజనేయులు తమ నామినేషన్లను ఉప సంహరించుకున్నారని ఆర్వో శ్రీను తెలిపారు. ప్రస్తుతం 24 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పేర్కొన్నారు.

## నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యం


ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, సెప్టెంబర్ 15: మండలంలోని పేద ప్రజలకు సేవలనందించడమే రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు లక్ష్యమని కడ్తాల్ జెడ్పీటీసీ, ట్రస్టు చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఇటీవల మండల పరిధిలోని సాలార్‌పూర్‌కు చెందిన జేమ్లా, హరియా, న్యామతాపూర్‌కు చెందిన గోపాల్‌దాస్ కృష్ణ వివిధ కారణలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ బుధవారం ఆయా గ్రామాల్లోని స్థానిక ప్రజాప్రతినిధులతో బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధితులను ఓదార్చి రాధాకృష్ణ ట్రస్టు తరపున జెడ్పీటీసీ రూ.ఐదువేల చొప్పున రూ.15వేలు, సాలార్‌పూర్‌లో ఎంపీటీసీ ప్రియ రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కడ్తాల్‌లో అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చిన కొప్పు లింగంను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీలు లచ్చిరాంనాయక్, ప్రియ, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.